





# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | శుక్రవారం 23 -05-2025 | సంపుటి : 01 సంచిక :165 | ఎడిటర్ ; పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# బిఆర్ఎస్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు

## పార్టీ రజతోత్సవ సభలో సీనియర్లకు దక్కని ప్రాధాన్యం

- పార్టీలో పనితీరుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసహనం
- బిజెపికి చేరువుతున్న తీరును తప్పు పట్టిన కవిత
- పార్టీలో ఎవరికీ అందనంత దూరంగా కెసిఆర్ తీరు
- కెసిఆర్‌ను ప్రశ్నిస్తూ.. లేఖను సంధించిన తనయ





**హైదరాబాద్, మే22 (ఆకాంక్ష ):** బిఆర్ఎస్ ఫ్యామిలీలో విభేదాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పదపదే చేస్తున్న ఆరోపణలు నిజం చేస్తూ కవిత రాసిన లేఖతో బటటబయలు అయ్యింది. దీంతో ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న వాదన జరుగుతోంది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇంకా ఈ లేఖలో ఆమె కేసీఆర్‌కు

మిగతాది 2 లో...

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

- ప్రభుత్వం సహకరిస్తే.. మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బేగంపేట అంతర్జాతీయ విమానా–శ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి



**హైదరాబాద్, మే22 (ఆకాంక్ష ):** తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని

మిగతాది 2 లో...

# ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

- రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి
- యువతను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మే22 (ఆకాంక్ష ):** రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు

మిగతాది 2 లో...

# బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్

- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ



**కరీంగనర్, మే22 (ఆకాంక్ష ):** గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను

మిగతాది 2 లో...

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో

## కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో

- కెసిఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు
- వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు
- అందాల పోటీలతో దుబారా ఖర్చులు
- సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు
- పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, మే22 (ఆకాంక్ష ):** కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు.ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు

మిగతాది 2 లో...

# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

## ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం

- సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతులు
- మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ
- రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం



మిగతాది 2 లో...

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

## ప్రభాకర్ రావు ఇంటికి సిట్ టీమ్ నోటీసులు



**హైదరాబాద్ ,మే22 (ఆకాంక్ష ):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇంటికి సిట్ టీమ్ చేరుకుని నోటీసులు అంటించారు. ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్‌గా ప్రకటించాలని నాంపల్లి కోర్టును పోలీసులు కోరారు. దీనికి సంబంధించి జనవరిలో పోలీసులు పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం రెండు రోజుల క్రితం కీలకమైన ఆదేశాలు ఇచ్చింది. ప్రభాకర్ రావు గడువులోపు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. కోర్ట్ ఇచ్చిన గడువులోపు హాజరుకాకుంటే ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తామని కోర్టు తెలియజేసింది. ప్రభాకర్‌రావు ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తే ఆయన స్థిర, చర ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది. జూన్ 20 లోపు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గురువారం తారామతిలోని

మిగతాది 2 లో...

# పాక్ కాల్పుల విరమణకు సాగిలపడింది:ఇందులో ట్రంప్ పాత్ర ఏ మాత్రం లేదు

**న్యూఢిల్లీమే22(ఆకాంక్ష ):** భారత్–పాక్ అణుయుద్దాన్ని ఆపానని, కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి తానే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడాన్ని విదేశాంగ మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు. విదేశీ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణపై తమ రెండు దేశాలు నేరుగా చర్చలు జరిపాయన్నారు. 'రెండు దేశాల ప్రతినిధులు హాట్‌లైన్‌లో మాట్లాడుకునేలా మాకు తగిన వ్యవస్థ ఉంది. మే 10న పాక్ ఆర్మీ



నుంచి మాకు ఒక సందేశం వచ్చిందని, ఫైరింగ్ ఆపడానికి తాము సిద్ధంగా ఉన్నామని దాని సారాంశం' అని జైశంకర్ స్పష్టంచేశారు. అయితే ఈ ప్రక్రియలో అమెరికా ఎక్కడ ఉందని అన్నారు. అలాగే ఉద్రిక్తతల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను వెల్లడించారు. 'అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన ప్రధానితో మాట్లాడారు. ఆ దేశ విదేశాంగ మంత్రి నాకు ఫోన్ చేశారు. వారు పాకిస్థాన్‌తోను మాట్లాడారు. ఒక్క అమెరికానే కాదు మిగతా

మిగతాది 2 లో...

# బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఏసీ/నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷-లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి-కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

# బిఆర్ఎస్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు

ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను చూస్తే, పార్టీ తీరుపట్ల ఆమె అసమనంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపితో అంటకాగేలా వ్యవహారాలు ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాల పై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి అంటూ కూడా సూచనలు చేశారు. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు. వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది. లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే సామ చెప్పినట్లుగా కేసీఆర్ ఫ్యామిలీలో ఏదో నడుస్తోందనే అనుమానం మరింత బలపడుతోంది. అంతా కెటిఆర్ పెత్తనం సాగుతోందని, కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇకపోతే ఫ్యామిలీలో కెసిఆర్‌ను పక్కన పెట్టారని, కెటిఆర్ అంతా తానై కెసిఆర్‌ను కూడా పట్టించుకోవడం లేదన్న పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వాదనలకు కూడా బలం చేకూరింది.

## తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు. అదివి బిడ్డల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

ప్రభాకర్ రావు ఇంటికి పోలీసులు చేరుకున్నారు. అయితే ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఇంటికి పోలీసులు నోటీసులు అంటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. అందులో భాగంగా పోలీసుల విచారణలో కీలకమైన అంశాలు వెలుగు చూశాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన తర్వాత ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నాడు. దీంతో సీబీఐకి తెలంగాణ సీఐడీ లేఖ రాసింది. దీనిపై స్పందించిన సీబీఐ.. ఇంటర్‌పోల్ సాయంతో రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసింది. అయినప్పటికీ ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు రాలేదు. దీంతో ఆయన పాస్‌పోర్టును కూడా సస్పెండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ప్రభాకర్ రావు విచారణకు రాకుండా డుమ్మాకొడుతూ వచ్చారు. మరోవైపు నాంపల్లి కోర్టు గతంలో ప్రభాకర్ రావుకు నాన్ బెయిలబుల్ వారెంట్ ఇచ్చింది. దాన్ని తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ రావు సవాల్ చేయగా... అక్కడ కూడా అతడికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. కొద్దిరోజుల క్రితమే ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టు కూడా ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు దారులన్నీ మూసుకు పోయాయని చెప్పుకోవచ్చు. దీంతో కచ్చితంగా పోలీసుల విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంది. ఒకవేళ కోర్టు ఇచ్చిన గడువులోపు విచారణకు ప్రభాకర్ రావు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

**జయపుర,మే22(ఆకాంక్ష ):** మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల



మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు. 'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహిమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో

పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో పైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మళ్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## పాక్ కాల్పుల విరమణకు సాగిలపడింది:ఇందులో ట్రంప్ పాత్ర ఏ మాత్రం లేదు

దేశాలు కూడా మనతో సంప్రదింపులు జరిపాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పుడు.. ఇతర దేశాల నుంచి కాల్స్ రావడం సహజమే. కాల్పుల విరమణ గురించి భారత్-పాక్ నేరుగా మాట్లాడుకున్నాయి. కాల్పులు ఆగాలంటే పాక్ నేరుగా మాతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టంచేశాం' అని మంత్రి క్లారిటీ ఇచ్చారు. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జైశంకర్ విమర్శలు చేశారు. 'మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడించారు.

## 50 శాతం సబ్సిడీతో పచ్చి రొట్టె ఎరువులు పంపిణీ...



**మచిలీపట్నం,ఆకాంక్ష :** మచిలీపట్నం మండల పరిధిలో అరిసేపల్లి రైతు సేవ కేంద్రం వద్ద 50% రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. రైతులు భూసారం మెరుగుపరచుకోవడానికి పచ్చి రొట్టె ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని నేలగొల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుంది. నేలలో ఉపయోగకరమైన సూక్ష్మజీవుల వృద్ధి జరుగుతుంది. రసాయనిక ఎరువులు వాడకంను తగ్గించుకోవడానికి పచ్చి రొట్టె ఎరువులు ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి డి హారిక తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు ,క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్, అరిసెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివయ్య , మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కాటం మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి లక్ష్మణ, చిట్టి బొమ్మ వనరాజు ,బసవయ్య ,పాండురంగారావు , %ూజూ,ూాం ,ఋతీఎవతీం% మొదలైన వారు పాల్గొన్నారు.

## లండన్ లో తొలి భారతీయ డిప్యూటీ మేయర్ ఉదయ్ ఆరేటికి శుభాకాంక్షలు

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, ఆకాంక్ష :** లండన్ (యూకే)లోని రాయల్ బరో ఆఫ్ కెన్సింగ్ టన్ మరియు చెల్సియా డిప్యూటీ మేయరుగా బాధ్యతలు స్వీకరించిన తొలి భారతీయుడు "ఆరియన్ ఉదయ్ ఆరేటి"కి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఆరియన్ ఉదయ్ 2018లో సెంట్రల్ లండన్ కెన్సింగ్ టన్ మరియు చెల్సియాకు మొదటి భారతీయ కౌన్సిలర్ (ఎమ్మెల్యేకు సమానమైన పదవి) గౌరవం పొందారని తెలిపారు. భారతదేశం నుంచి యూకే వెళ్లి అనేక సవాళ్లు ఎదుర్కొని ధృఢ సంకల్పం, స్పష్టమైన ధృక్పధంతో రాజకీయంగా ఎదుగుతున్న ఆరియన్ ఉదయ్ కు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శుభాభినందనలు తెలిపారు.

## మే 23 వ తారీఖున కృష్ణా జిల్లా మినీ మహానాడు

### కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు.



**మచిలీపట్నం, ఆకాంక్ష :** తెలుగుదేశం పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహానాడు కార్యక్రమం మే 27 28 29 కడపలో జరుగుతున్నందున ఆ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహ కృష్ణాజిల్లా మినీ మహానాడు కార్యక్రమాన్ని మే 23 వ తారీఖున అనగా రేపు ఉదయం 10 గంటలకు మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ లో గల సత్య కన్వెన్షన్ లో జరుగుతుందని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు గారు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కృష్ణాజిల్లాలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల్లో నియోజవర్గ మినీ మహానాడు కార్యక్రమాలు జరిగాయని వాటికి విశేషణ ఆదరణ లభించిందని అలాగే రేపు అనగా 23వ తారీఖున కృష్ణాజిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కూడా జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తరాల వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గద్దె క్రాంతి కుమార్



**పటమట,ఆకాంక్ష :** హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని 15 డివిజన్ గాంధీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం ఉదయం టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారికి గద్దె క్రాంతి కుమార్ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు నిమిత్తం రూ 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అదే క్రాంతి కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డన చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 2 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గాదిరెడ్డి అమ్ములు, చిన్నం ఈశ్వరరావు, ధార జయరామ కృష్ణ శాస్త్రి, వల్లభనేని నరసింహారావు, లంకె రాజు, చిన్నం వేంకటేశ్వర రావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆళ్ళ హరి

**గుంటూరు, ఆకాంక్ష :** రికార్డు స్థాయిలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన తెనాలి నియోజకవర్గ జనసైనికులను , వీర మహిళలను ప్రత్యేకంగా అభినందించిన జనసేన పార్టీ అగ్రనేత , పార్టీ పీ ఏ సి చైర్మన్ , రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్. ఈ సందర్భంగా మనోహర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , నగర కార్యదర్శి షేక్ మెహబుబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- వైసీపీ 5 సంవత్సరాల పాలనలో విజయవాడను పట్టించుకోలేదు
- 3వ డివిజన్‌లో పర్యటించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**పటమట, ఆకాంక్ష :** తూర్పు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల్లో ఒకటైన పుల్లేటి కట్ట డ్రైయిన్, రోడ్డు సమస్యకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గుణదల పంచాయితీ ఆఫీస్, పోస్టాఫీస్ ఏరియాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి పర్యటించారు. కార్పోరేషన్ పట్టణప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాటుగా స్థానికులతో కలిసి పుల్లేటి కట్ట రోడ్డును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే నగరంలోని రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. 2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నగరంలోని డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపర్చడానికి స్ట్రామ్ వాటర్ నిధులను సుమారు రూ. 450 కోట్లను కేంద్రం నుంచి తీసుకువచ్చారని చెప్పారు. ఆ నిధులతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పనులు కూడా చేపట్టామన్నారు. 2019వ సంవత్సరంలో ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆ స్ట్రామ్ వాటర్ నిధులతో చేపట్టిన పనులను ముందుకు సాగనివ్వలేదన్నారు. ఆ నిధులను ఏమీ చేశారో కూడా తెలియని పరిస్థితి అన్నారు. అందువల్లనే ఇప్పుడు చిన్నపాటి వర్షానికి సైతం నగరంలోని కాలనీలు జలమయం అవుతున్నాయన్నారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో విజయవాడ నగరం అభివృద్ధి గురించి అస్సలు పట్టించుకోలేదన్నారు. నగరంలోని డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరచడనికి కూటమి ప్రభుత్వం మళ్ళీ చర్యలను చేపట్టిందన్నారు. అందులో భాగంగా పుల్లేటి కట్ట డ్రైయిన్‌తో పాటుగా రోడ్డును విస్తరించడం ద్వారా చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అందుకోసం కాలనీలోని కొన్ని రహదారులను తాత్కలికంగా మూసి వేయాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయని, అందుకు కాలనీ వాసులు తమకు సహకరిస్తామని చెప్పారన్నారు. డ్రైయిన్‌తో పాటుగా రోడ్డును విస్తరించడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రోడ్డు రెండు వైపులా విస్తరిస్తామని ఈ అంశంపై మున్సిపల్ కమీషనర్‌తో సమావేశం నిర్వహించనున్నామని ఎంపీ చెప్పారు. ఇ ఎస్ ఐ ఆసుపత్రి నుంచి రమేష్ హాస్పిటల్ వరకు ఈ డ్రైయిన్ నిర్మాణం చేస్తామన్నారు. డ్రైయిన్ సరిగా ఉండటం వల్ల మురుగునీరు నిల్వ ఉండదని దీనివల్ల స్థానికులకు ఆరోగ్య సమస్యలు రావని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ట్రామ్ వాటర్ నిధులతో నగరంలో డ్రైనేజీల వ్యవస్థను మెరుగు పర్చడానికి చర్యలు చేపట్టి నిధులను కూడా సమకూర్చారని చెప్పారు. ఆ సమయంలోనే పనులు కూడా చేపట్టామన్నారు. నగరంలోని డ్రైయినేజీ సమస్యలను పరిష్కరించడానికి ఎన్ని కోట్ల రూపాయిలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. పుల్లేటి కట్ట డ్రైయిన్ విస్తరించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. డ్రైయిన్, రోడ్డు విస్తరణ అంశంపై మున్సిపల్ కమీషనర్‌తో పాటుగా ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించి పరిష్కార మార్గం చూపుతామని అన్నారు. పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొప్పన భవకుమార్, దేవినేని చందు, పేరేపి ఈశ్వర్, కార్పోరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి పండు, దాసరి గాబ్రియేల్, భాస్కర్, చలసాని రమణ, రాగాని సాయి, సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఏసీపీ మోహన్‌బాబు, ఈఈ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం తప్పనిసరిగా పిలవాలి




**మచిలీపట్నం,ఆకాంక్ష :** జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ప్రజా ప్రతినిధులు అయిన ఎంపీపీలు జడ్పిటిసిలను తప్పనిసరిగా పిలవాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులకు సూచించారు. గురువారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఆమె అధ్యక్షతన కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుట కోసం జడ్పీ నిధుల నుండి 30 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు తీర్మానం చేశారు. ఈ నిధులను ఎంపీపీ జడ్పిటిసిలు సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ కోరారు. దీంతో వారు చప్పట్లతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రామాల్లో మంచినీటి పథకాలు బాగా పనిచేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. అనంతరం ఘంటసాల మండలం జడ్పిటిసి తుమ్మల మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీకాకుళంలో చెరువు మట్టిని కొందరు అక్రమంగా త్రవ్వి 200 ట్రిప్పర్ లతో తరలిస్తున్నారని, అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై వివరాలు తెలుసుకునేందుకు సంబంధిత గనుల శాఖ అధికారులను విచారిద్దామని జెడ్పీ చైర్ పర్సన్ పిలువగా వారు సమావేశానికి గైరు హాజరు కావడంతో స్టాచుటరి సమావేశం అయినప్పటికీ ఎందుకిలా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ అధికారి తప్పకుండా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేలా చూడాలని కలెక్టర్లను కోరారు. తదుపరి జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్, పలువురు ఎంపీపీలు, జడ్పిటిసిలు మాట్లాడుతూ తమకు తమ మండలాల పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని అధికారులు ఎలాంటి సమాచారం అందించడం లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వారు తమకు సమావేశానికి వచ్చి పోవడానికి 5000 రూపాయలు ఖర్చు అవుతుందని, గత 2 సంవత్సరాలుగా తమకు ఎటువంటి గౌరవ వేతనం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ ఎంపీపీలు జడ్పిటిసిలు అందరూ సమావేశము బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తో పాటు జడ్పీ ఇన్చార్జి సీఈవో ఆర్సి ఆనందకుమార్ చాలాసార్లు ఎంపీపీలు, జడ్పిటిసి లను సమావేశానికి తిరిగి రావలసినదిగా కోరినప్పటికీ వారు ఏమాత్రం స్పందించలేదు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మొదలయ్యాక మండలాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం ఎంపీపీ జడ్పిటిసి లను లకు సమాచారం అందించడం కానీ పిలవడం గాని చేయడం లేదని వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదన్నారు. దీంతో వారు సమావేశం బహిష్కరించి వెళ్లిపోయారన్నారు. ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయకూడదు అనుకుంటే తక్షణమే దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీపీ, జడ్పిటిసిల గౌరవేతనం చెల్లింపుకు ప్రభుత్వానికి రెండుసార్లు బిల్లులు పంపిన చెల్లింపు కాలేదని దీనిపై ప్రభుత్వం ఆలోచించి స్థానిక సంస్థలకు విలువ ఇచ్చి చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం నుండి ఈ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తదనంతరం కృష్ణాజిల్లా ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ప్రోటోకాల్ నిబంధన అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు తప్పనిసరిగా అనుసరించాలన్నారు. ఇందుకు భిన్నంగా ఎవరు ప్రవర్తించిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జడ్పీ నిధుల నుండి 30 కోట్ల రూపాయలను మండలాలకు కేటాయించారని అక్కడ జరిగే పనుల్లో తప్పకుండా స్థానిక ప్రజా ప్రతినిధులను ముఖ్యంగా ఎంపీపీ, జడ్పిటిసి లను భాగస్వాములు చేయాలన్నారు. ఎంపీపీలు, జడ్పిటిసిల గౌరవ వేతనం చెల్లింపు విషయమై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ మండలాల పరిధిలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ప్రోటాకాల్ తప్పక పాటించాలని, స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి లకు విధిగా సమాచారం అందించాలన్నారు. జిల్లా పరిషత్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తీసుకున్న చర్యలపై వచ్చే సమావేశానికి నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తొలుత కాశ్మీర్లో గత ఏప్రిల్ 22వ తేదీన జరిగిన పెహల్గాం ఉగ్రదాడిలో మృతిచెందిన 26 కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ సభ్యులందరూ మౌనం పాటించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో త్రివిధ దళాలు ఉగ్ర మూకలను తుదముట్టించినందుకు, కొంతమంది మన వీర జవాన్లు అసువులు బాసినందులకు అందరూ సంఘీభావం తెలియజేశారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ్, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంపీపీలు, జడ్పిటిసిలు, కృష్ణ ఎన్టీఆర్ ఏలూరు జిల్లాల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు.....

**మచిలీపట్నం, ఆకాంక్ష :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ వాడవాడలా ఆంజనేయ స్వామి దేవాలయల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారని అన్నారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజాది కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో తులతూగుతూ ఆయురారోగ్యాలతో ప్రజలు సంతోషంగా ఉండేలా హనుమంతుని కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరి పై ఉండేలా ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్టు గోపి చంద్ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ ఈడేపల్లి శక్తి గుడి ప్రాంగణంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి వారికి భక్తుల కానుకలతో వెండి తొడుగు ను ఆళ్ల మాధవ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వెండి తొడుగును అలంకరించారని అన్నారు. అనంతరం ఆళ్ళ మాధవ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ గావించారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఫణికుమార్ మాట్లాడుతూ హనుమంతుడు సీతారాముల దాసునిగా, రామ భక్తునిగా, విజయప్రదాతగా, రక్షకునిగా హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలవబడే దేవుడు అని ఆంజనేయుడు, హనుమాన్, బజరంగ బలి, మారుతి, అంజనిసుతుడు వంటి ఎన్నో పేర్లతో భక్తులు పూజిస్తారని విదేశాల్లో సైతం హనుమంతుని ఆరాధిస్తారని తెలిపారు. ఆంజనేయ స్వామి దేవాలయం లేదా విగ్రహం లేని గ్రామాలు అరుదని అన్నారు .నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ కు విన్నకోట నరసింహారావు ఆళ్ల మాధవ తదితరులు శాలువాతో సత్కరించి పండితులచే ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఇరువురికి కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గడ్డం రాజు, ఆళ్ళ మాధవ, పి వి ఫణి కుమార్,చిన్నంశివ, లోగిశెట్టి స్వామి, బచ్చుల అనిల్,దేవనూరివీరబాబు, మంచాల రాంబాబు, బసవయ్య ఆలయ ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపార, వాణిజ్య వర్గాలకు అండగా కూటమిప్రభుత్వం:మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట ,ఆకాంక్ష :** కూటమి ప్రభుత్వంలో వాణిజ్య, వ్యాపార వర్గాలవారు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా తమ కార్యకలాపాలు సాగించుకునే స్నేహపూర్వక సత్సంబంధాలు ఉన్నాయని, గతంలో మాదిరి వేధింపులు, దౌర్జన్యాలు, బెదిరింపులకు స్థానం లేదని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.నూతన కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, కొత్తమసు శ్రీనివాసరావు ,అరెకట్ల కోటేశ్వరరావు, కొప్పురావూరి రాధాకృష్ణ మరియు సభ్యులతో ప్రత్తిపాటి ప్రమాణం చేయించిన అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. చిలకలూరిపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో అన్నివర్గాల వారు ఉన్నారని, కూటమిప్రభుత్వంలో వ్యాపారులకు అవసరమైన అన్ని సహాయసహకారాలు అందుతాయని ప్రత్తిపాటి తెలిపారు. వ్యాపారులు ఎలాంటి అభద్రతాభావానికి లోనుకాకుండా తమ పనులు చేసుకోవచ్చన్నారు. గతంలో నియోజకవర్గంలో వ్యాపారుల్ని, ప్రజల్ని భయపెట్టిన వారు ఇప్పుడు కనిపించకుండా పోయారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. వ్యాపారులు కష్టపడి పనిచేసుకోవడంతో పాటు, తమ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వెచ్చించాలని, వివిధ మార్గాల్లో పదిమందికి సాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. రాజకీయాలు, వర్గాలకు, అభిప్రాయబేధాలకు అతీతంగా ఛాంబర్ కామర్స్ కార్యకలాపాలు కొనసాగాలని ప్రత్తిపాటి వ్యాపారులకు సూచించారు. ప్రభుత్వం వ్యాపార, వాణిజ్యవర్గాలకు అనేక అవకాశాలు కల్పిస్తోందన్న ప్రత్తిపాటి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా వ్యాపారరంగంలో అడుగుపెట్టాలనుకునేవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు తగిన మంచి రోడ్డు, రవాణా సౌకర్యం చిలకలూరిపేటకు ఉందని, భూమి, నీటి వసతులు మరో అనుకూలతని ప్రత్తిపాటి వ్యాపార వర్గాలకు సూచించారు. ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు, అనుభవం గడించిన వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచి, వారిని ప్రోత్సహించాలని, తద్వారా ఉపాధి అవకాశాలతో పాటు, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, వక్కలగడ్డ భాస్కర్ రావు, యేల్చురి వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి రవి శంకర్, కనమర్లపూడి రమేష్, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి తదితరులున్నారు.





# ఉద్యోగమే చివరి అవకాశం కాదు

- ఘనంగా కెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అచివర్స్ డే
- 238 మంది విద్యార్థులు కు ఉద్యోగ నియామక పత్రాలు

**మచిలీపట్నం, ఆకాంక్ష :** విద్యార్థికి ఉద్యోగమే చివరి అవకాశం కాదు అని, రెడ్ బస్ వ్యవస్థాపకుడు ఫణీంద్ర శర్మ...రెడ్డి లాబ్స్ వ్యవస్థాపకులు అంజి రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరింత ఎత్తుకు ఎదగాలని పార్లమెంట్ సభ్యులు బాలశౌరి పేర్కొన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అచివర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పండగకు ఇంటికి వెళ్లేందుకు బస్ టికెట్ దొరకలేదని, తనకు లాగా మరొకరు ఇబ్బంది పడకూడదని ఐదు లక్షల రూపాయలు తో రెడ్ బస్ సంస్థను స్థాపించి ఎనిమిది వందల కోట్ల కు ఆ సంస్థను విక్రయించిన ఫణీంద్ర శర్మ ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఐడిపిఎల్ సంస్థలో చిన్న ఉద్యోగం చేసుకునే అంజి రెడ్డి ఆ ఉద్యోగం తో సంతృప్తి చెందక రెడ్డి లాబ్స్ ఫార్మా కంపెనీ స్థాపించి వేలకోట్ల టర్నోవర్ సాధిస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విజయాలు ఒక రోజులో రావు అని, పట్టుదల, క్రమశిక్షణ తో సాధించవచ్చని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో అథ్లెటిక్ ట్రాక్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, టెన్నిస్ కోర్టు నిర్మాణం కోరుతూ కేంద్ర ప్రభుత్వం కు ప్రతిపాదనలు చేయడం జరిగింది అని వాటి సాధనకు కృషి చేస్తానని సభా ముఖంగా ప్రకటించారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ చిన్న కుటుంబంలో జన్మించిన తాను విద్యను నమ్ముకునే ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆటకాయి వ్యవహారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రారంభోపన్యాసం చేస్తూ రెండున్నర లక్షల నుండి నాలుగు లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. వ్యక్తిగత నైపుణ్యం పెంచుకుంటే మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య వై కే సుందర కృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, పలు విభాగాల ఆచార్యులు, సహాయ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం చేసి వారి చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు. తొలుత డా బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం కు ఎంపి బాలశౌరి, ఎస్ పి గంగాధరరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# కరీంనగర్ నుంచి తిరుపతి వెళ్ళే రైలు వారానికి నాలుగు రోజులు నడుపాలి

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్(ఆకాంక్ష న్యూస్) :** తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు రైల్వే శాఖ మంత్రిగా మమతా బెనర్జీ ఉన్నప్పుడు ఈ స్టేషన్ ను మార్పు చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్ లలో తెలంగాణ నుండి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకున్నామని, 1267, 1268 కరీంనగర్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి కరీంనగర్ వెళ్ళే రైలు వారానికి రెండు రోజులు నడుస్తుంది దానిని ప్రతిరోజూ లేదా వారానికి నాలుగు రోజులు నడిచేలా చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పొన్నం కోరారు.తిరుపతి రైలుకు ప్రయాణికుల రద్దీ బాగుండడంతో నిత్యం వెళ్లేలా చేస్తే చాలా బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లో పార్టిలైజర్ లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ సమస్యలను తొలగించామన్నారు. కరీంనగర్ నుంచి ముంబయి, షిర్డీలకు రైలు ప్రారంభిస్తే అందరికీ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య పాల్గొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు.



# అన్న క్యాంటీన్లో ప్రజల్లోకి ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసుకోండి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ, ఆకాంక్ష :** అన్న క్యాంటీన్ లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం గాంధీజీ మహిళా కళాశాల వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న కాంటీన్ లో ఆహారం సేవించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్ ను పరిశీలించి ఎటువంటి మరమ్మతులున్నా వెంటనే చేయించాలని. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అన్నా క్యాంటీన్లలో ఎటువంటి సమస్య తలెత్తకూడదని. అందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.

# దివిసీమకు ఖ్యాతి తెచ్చిన వేటూరి.....


## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా వేటూరి వర్ధంతి
## వేటూరికి గాయకుల స్వర నీరాజనం
## నివాళులు అర్పించిన సంగీత, నృత్య అభ్యాసకులు



**అవనిగడ్డ, ఆకాంక్ష :** దివిసీమకు ఖ్యాతి తెచ్చిన గొప్ప సినీ పాటల రచయిత వేటూరి సుందర రామ్మూర్తి అని నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి అన్నారు.గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రం సభా వేదికపై వేటూరి వర్ధంతి సందర్భంగా స్వర నీరాజనం నిర్వహించారు.ప్రముఖ గాయకులు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ వేటూరి పాటలు ఆలపించి అంజలి ఘటించారు. వేటూరి చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటస్వామి మాట్లాడుతూ మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లికి చెందిన వేటూరి తెలుగు సినీ వినీలాకాశంలో కాంతులు వెదజల్లే అద్భుతమైన గీతాలు అందించారని తెలిపారు.ఈ సందర్భంగా గాంధీ క్షేత్రం – ఈశ్వర్ అకాడమీ సంగీత, నృత్య, సాహస విద్యా అభ్యాసకులు వేటూరికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కర్రసాము అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సింహాద్రి పవన్, ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, కూటమి నాయకులు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), గరికపాటి శ్రీనివాసరావు, కొండవీటి పాండురంగారావు, కాగిత రామారావు, గరికపాటి హరిబాబు, కొట్టె విజయ్, రేపల్లె మాధవ, గాలం శ్రీను, అకాడమీ నిర్వాహకులు ఈశ్వర్, విశ్వ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పక్షాలు సహకరించాలి:డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం

## అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు దిశగా ప్రోత్సహించాలి



**విజయవాడ, ఆకాంక్ష :** ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పక్షాలు అధికారులకు సహకరించాలని, అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈసీఐ ఆదేశాల మేరకు ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్వో, డీఈవో, సీఈవో తమతమ పరిధిలో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు వారి బూత్ లెవెల్ అసిస్టెంట్లకు సూచనలు చేసి వారి పరిధిలోని బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఎవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్వోకు తెలియపరచాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వారి విషయమై ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందజేశారు. రాష్ట్రానికి సంబంధించి శ్రీకాకుళం నుంచి బాపట్ల జిల్లా వరకు 1 నుంచి 100 నంబర్ల నియోజకవర్గాల వరకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కో బీఎల్వో లేదా బీఎల్వో సూపర్వైజర్కు జూన్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో మొదటి విడత శిక్షణ ఉంటుందని ఎన్నికల సంఘం తెలియజేసినట్లు వివరించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు. సమావేశంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సలీమ్, డీవీ కృష్ణ (సీపీఎం), కె.పరమేశ్వరరావు (ఆప్), తరుణ్ కాకాని (బీజేపీ), బి.అనిల్ (టీడీపీ), జె.శ్రీనివాస్ (జనసేన) పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు చేయూత అందించిన అసిస్ట్ సింథైన్ , గ్రీన్ కో ఇండస్ట్రీస్



**చిలకలూరిపేట ,ఆకాంక్ష :** బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం లోని 150 మంది చిరు వ్యాపారులకు సింథైన్ ఇండస్ట్రీస్ - మేదరమెట్ల మరియు గ్రీన్ కోకంపెనీ - హైదరాబాద్ వారి సహకారంతో చిలకలూరిపేట లోని అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అద్దంకి నందు గొట్టిపాటి రవికుమార్ ద్వారా 150 తోపుడుబండ్లు ఉచితంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ , సింథైనా కంపెనీ నుండి ఆంజనేయులు , సలాం , అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జె.కృష్ణ హరీష్, అసిస్ట్ సిబ్బంది , మేలుకొలుపు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అనారోగ్య బాధితురాలికి ఎల్.ఓ.సి మంజూరు




**విజయవాడ రూరల్, ఆకాంక్ష :** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామానికి చెందిన నంద్రు కిరణ్మయి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆమెకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వైద్య చికిత్సల కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.60 వేలు మంజూరయ్యాయి.దీనికి సంబంధించిన ఎల్.ఓ.సిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో గురువారం అందజేశారు. దీన్ని సద్వినియోగం చేసుకుని తగు చికిత్స పొంది ఆరోగ్యంగా ఉండాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీహనుమాన్ జయంతి వేడుకలు



**అవనిగడ్డ ,ఆకాంక్ష :** గురువారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు చల్లపల్లి లో ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్లోని శ్రీపంచముఖ అభయాంజనేయస్వామి వారి ఆలయంలో, నారాయణరావునగర్లోని ఆలయం, శ్రీప్రసన్న భక్తాంజనేయస్వామి వారి ఆలయం తదితర ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ సెంటరులోని శ్రీపంచముఖ అభయాంజనేయస్వామి వారి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. శ్రీఅయ్యప్పస్వామి క్షేత్రంలోని శ్రీదాసాంజనేయస్వామికి పూజలు చేశారు. చల్లపల్లితోపాటు రామానగరం, లక్ష్మీపురం, మంగళాపురం, మాజేరు, వక్కలగడ్డ, పురిటిగడ్డ తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

# గ్రీన్ టాక్స్ తగ్గింపుపై లారీ ఓనర్స్ హర్షం



**విజయవాడ, ఆకాంక్ష :** రవాణా వాహనాలపై గత ప్రభుత్వం హరిత పన్ను సంవత్సరానికి రూ. 25 వేల వరకు పెంచడాన్ని కూటమి ప్రభుత్వం సమీక్షించి గణనీయంగా తగ్గించడం పట్ల ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వై.వి.ఈశ్వరరావు హర్షం వ్యక్తంచేశారు. ఇకపై 7-12 ఏళ్ల నాటి వాహనాలకు ఏటా రూ.1,500, అలాగే 12 ఏళ్లు దాటిన వాహనాలకు రూ. 3 వేల మేర గ్రీన్ ట్యాక్స్ వసూలుకు రాష్ట్రప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీచేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆ మేరకు గురువారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖమంత్రి కొలుసు పార్థసారథిని ప్రధానకార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, సభ్యులు చెన్నుపాటి వజీర్, సూరపనేని సురేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ధాన్యం కమీషన్ జమలో జాప్యం: రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో

**వరంగల్ (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పౌరసరఫరాల శాఖ నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల ఖాతాల్లోకి జమ కావలసిన ధాన్యం కమీషన్ నిధులు గత రెండున్నర నెలలుగా జమ కాకుండా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ జాప్యం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వరంగల్ జిల్లాలో, 89,610 క్వింటాళ్ల ధాన్యానికి 1019 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయినప్పటికీ, ఇంకా 368 మంది రైతులకు 13,676 క్వింటాళ్ల ధాన్యానికి సంబంధించిన రూ. 3.17 కోట్ల పైచిలుకు చెల్లించాల్సి ఉంది . ఇక తూర్పుగోదావరి జిల్లాలో, ప్రభుత్వం 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ఇప్పటివరకు 1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించబడింది. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వకపోవడం, ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండడం వంటి కారణాలతో అధికారులు ధాన్యం కొనుగోలు చేయడంలో వెనుకడుగు వేస్తున్నారు .ఈ పరిస్థితుల నేపథ్యంలో, రైతులు తమకు రావాల్సిన ధాన్యం కమీషన్ నిధులు త్వరితగతిన జమ చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# వర్షాలతో గుడివాడ నియోజకవర్గంలో ఒక్క ఎకరా కూడా మునగనివ్వను:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## పాలకోడు డ్రైన్లో పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము....

- కూటమి ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం....
- రూ.3 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైన్లలో పూడిక తీత పనులు....



**గుడివాడ,ఆకాంక్ష :** మాది రైతు ప్రభుత్వమని, రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. వర్షాల వల్ల నియోజకవర్గంలో ఒక్క ఎకరా పంట కూడా మునిగనివ్వనని ఆయన స్పష్టం చేశారు. గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం గ్రామంలోని పాలకోడు డ్రైన్లో పూడికతీత పనులను పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ప్రోక్లైన్ నడుపుతూ డ్రైన్ లోని పూడికను ఎమ్మెల్యే రాము తొలగించారు.అనంతరం స్థానిక రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇతర డ్రైన్లలో పూడికతీత పనులను త్వరగతిన ప్రారంభించాలని డ్రైనేజీ శాఖ ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే రాము ఫోన్ చేసి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలనతో డ్రైనేజీ వ్యవస్థ సర్వనాశనం అయిందన్నారు.రైతుల ఇబ్బందులను స్వయంగా చూసి వారు కష్టాన్ని తెలుసుకున్న తాను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రధాన డ్రైన్లలో మూడు కోట్ల రూపాయలతో పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే అనేక డ్రైన్లలో పనులు పూర్తికాగా, త్వరలో పోలరాజు, కొమరవోలు డ్రైన్లలో పూడిక తీత పనులు ప్రారంభమవుతాయన్నారు. పంట కాలువలు మరియు డ్రైన్లలో జరుగుతున్న పనుల్లో నీటి సంఘాలు చాలా ఉత్సాహంగా పాల్గొంటున్నాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా, కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో పనులు చేసేలా నీటి సంఘాలు స్థానిక రైతులతో కలిసి పర్యవేక్షిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో డ్రైనేజీ వ్యవస్థను సర్వనాశనం చేసి, రైతాంగానికి నష్టం కలిగించిందని ఎమ్మెల్యే రాము మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతాంగ శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.గత ఏడేళ్లుగా పాలకోడు డ్రైన్ ను పట్టించుకోకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డామని ఎమ్మెల్యే రాము చొరవతో కూడికతీత పనులు జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేసిన డ్రైన్ పరివాహక రైతులు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,డ్రైనేజీ %ణజు% గణపతి, %ూజు% కుమార్,టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, కూటమి పార్టీల నీటి సంఘం డీసీలు నాయకులు మలిపెద్ది సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు ,బొప్పన శివప్రసాద్, వీరమాచినేని శివప్రసాద్, నాగ వెంకటేశ్వరరావు, తనకోటి, పెద్దిబోయిన రాజు, లింగం చిట్టిబాబు, పేర్ని జగన్, అడుసుమిల్లి శివ రాజేష్, బుర్ర నాగేశ్వరరావు, చలసాని శ్రీధర్, ఆంజనేయులు, వీరవరపు వంశీ కృష్ణ, అట్లూరి స్వరూప్, మేక వెంకటేశ్వరరావు, అనిల్, శివన్నారాయణ, మెండం వీర్రాజు, కాశీయా, విజయ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర స్ట్రీట్‌గా బీఆర్‌టీఎస్ రోడ్డు:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

- జూన్ 21 వరకు రోజూ ఉదయం ప్రత్యేక యోగా కార్యక్రమాలు
- ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలి

**విజయవాడ, ఆకాంక్ష :** ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంతో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని.. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిసున్నామని, విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు-సత్యనారాయణపురం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమని.. రోజూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతివృత్తం ఆధారిత యోగా సెషన్లతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని.. ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా.. ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని.. జీవితాంతం




యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### మన చారిత్రక సంపదను సద్వినియోగం చేసుకోవాలి: మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర....

యోగా అనేది భారతీయ వారసత్వ, చారిత్రక సంపద అని.. ఈ సంపదను సద్వినియోగం చేసుకొని.. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుకావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. యోగా అభ్యసనను ఏ ఒక్క రోజుకో పరిమితం చేయకుండా జీవితాంతం ప్రతిరోజూ యోగాను ఆచరించడం వల్ల కొత్త ఉత్తేజంతో మంచి ఫలితాలు సాధించొచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె.షమ్మీ తదితరులు పాల్గొన్నారు






# అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా వేటూరి వర్ధంతి

**కోడూరు, ఆకాంక్ష :** అవనిగడ్డ లో వేటూరికి గాయకుల స్వరనీరాజనం నివాళులు అర్పించిన సంగీత, నృత్య అభ్యాసకులు అవనిగడ్డ దివిసీమకు ఖ్యాతి తెచ్చిన గొప్ప సినీ పాటల రచయిత వేటూరి సుందర రామ్మూర్తి అని నియోజకవర్గ జనసేన పార్టీ నీ ని య ం రా ్న య ం క ం ల ం అన్నపరెడ్డివెంకటస్వామి అన్నారు. గురువారం సాయంత్రంఅవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంఆధ్వర్యంలో గాంధీ క్షేత్రం సభా వేదికపై వేటూరి వర్ధంతి సందర్భంగా స్వర నీరాజనం నిర్వహించారు. ప్రముఖ గాయకులు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ వేటూరి పాటలు ఆలపించి అంజలి ఘటించారు. వేటూరి చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.వెంకటస్వామి ,మాట్లాడుతూ మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లికి చెందిన వేటూరి తెలుగు సినీ వినీలాకాశంలో కాంతులు వెదజల్లే అద్భుతమైన గీతాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రం - ఈశ్వర్ అకాడమీ సంగీత, నృత్య, సాహస విద్యా అభ్యాసకులు వేటూరికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కర్రసాము అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సింహాద్రి పవన్, ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, కూటమి నాయకులు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), గరికపాటి శ్రీనివాసరావు, కొండవీటి పాండురంగారావు, కాగిత రామారావు, గరికపాటి హరిబాబు, కొట్టె విజయ్, రేపల్లె మాధవ, గాలం శ్రీను, అకాడమీ నిర్వాహకులు ఈశ్వర్, విశ్వ పాల్గొన్నారు.



# జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ పునః ప్రారంభం:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్
- రేషన్ దుకాణాల ద్వారా అత్యంత పారదర్శకంగా సరుకుల పంపిణీ



**విజయవాడ, ఆకాంక్ష :** రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభించి కార్డుదారులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని.. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, పంపిణీలో డీలర్లు అత్యంత పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీపై గురువారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు, రేషన్ దుకాణాల డీలర్లు, డీలర్ల అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయిలో మాసాంతానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థపై కార్డుదారులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు సేవలందించేలా చూడాలన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని,ఇందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన విధంగా స్టాక్‌ను నిర్వహించడం, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయడం, కార్డుదారునికి ఈ-పోస్ రిసీట్ అందించడం వంటివి చేయాలన్నారు. ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా ఏర్పాటుచేయాలన్నారు. ఏదైనా సాంకేతిక సహకారం కావాలంటే టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవల విషయంలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొని, ఎప్పటికప్పుడు విశ్లేషించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నిబద్ధతతో రేషన్ దుకాణాలు కార్డుదారులకు సేవలందించాలని, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసేలా సరుకులు పంపిణీ విధానాన్ని అమలుచేయాలని సూచించారు. ఏపీఎస్‌టీపీడీఎస్ (నియంత్రణ) ఆర్డర్, 2018 ఉల్లంఘనలకు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు చల్లా లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్.లక్ష్మణబాబు, డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎం.వెంకటరావు, జిల్లా ప్రెసిడెంట్ యు.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి.శివప్రసాద్, జిల్లా ట్రెజరర్ ఎం.భూషణం, పౌర సరఫరాల డీటీలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు

# భవిష్యత్ విద్యుత్ వాహనాలదే

## ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్

- పర్యావరణహిత ఇంధన వినియోగం పెరగాలి
- వినియోగదారులకు ఫ్రెండ్లీగా డీజేటీ హైకా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు
- ఈవీ ఛార్జింగ్ సొల్యూషన్‌లను ప్రారంభించిన ఎంఎస్‌ఎంఈ మంత్రి డా. శ్రీనివాస్

**విజయవాడ, ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రమైన, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంఎస్‌ఎం ఈ శాఖ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. భవిష్యత్తు విద్యుత్ వాహనాలదేనని, వాటిని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు, రాయితీలతో ఓపాటుగా అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. విజయవాడ క్లబ్‌లో గురువారం ప్రముఖ విద్యుత్ వాహనాల ఉత్పత్తుల తయారీ సంస్థ డీజేటీ హైకా ఆధ్వర్యంలోని అధునాతన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మంత్రి డా. శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ఒక అద్భుతమైన అడుగు ఇది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీజేటీ హైకా అభివృద్ధి చేసిన 60 కిలోవాట్ డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 240 కిలోవాట్ డీసీ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 3.3 కిలోవాట్, 7.4 కిలోవాట్ ఏసీ ఛార్జర్‌లను రాష్ట్రంలో ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు. విద్యుత్ వాహనాలు(ఈవీ) శబ్ద, వాయు కాలుష్యాలను తగ్గించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో సమాజం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఆధారిత వాహనాల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. మనం నివసించే పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవడమే కాకుండా, స్వచ్ఛమైన సాంకేతికత, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించాలని మంత్రి డా. శ్రీనివాస్ కోరారు. తద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశీయంగా ఈవీ విస్తృతిని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సబ్సిడీలు, ప్రోత్సాహకాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. ఈ సహకారం వినియోగదారులు, వ్యాపారులు పర్యావరణహిత వాహనశ్రేణి వైపు మారడాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.




### పలు రాష్ట్రాలతోపాటు ఏపీలోనూ..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీజేటీ హైకా సంస్థ ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల అతిపెద్ద తయారీదారుగా అవతరిస్తోందని మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విశాఖపట్నంలో పరిపాలనా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, రాష్ట్రమంతటా సేవలను విస్తరిస్తోందని వివరించారు. డీజేటీ హైకా ఇప్పటికే హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు సహా దేశంలోని పలు ఇతర ప్రాంతాలలోనూ ఈవీ చార్జింగ్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చిందని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తన పరిధిని విస్తరిస్తోందని పేర్కొన్నారు. వినియోగదారులు సులభంగా సేవలు పొందేలా గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో సొంత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తేవడాన్ని మంత్రి అభినందించారు. ఈ యాప్ ఈవీ వినియోగదారులు ఛార్జింగ్ స్టేషన్లను గుర్తించడానికి, ఇంటిగ్రేటెడ్ పేమెంట్ గేట్‌వే ద్వారా సురక్షితమైన చెల్లింపులు చేయడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అలాగే డీజేటీ హైకా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు పూర్తిగా ఆటోమేటెడ్ అని, వాటిని వినియోగించడానికి ఎవరి సహకారం అవసరం లేదని స్పష్టం చేశారు. ఇది పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉంటుందని ఎంఎస్‌ఎంఈ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజేటీ హైకా వ్యవస్థాపకులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సేవలు ప్రారంభించిందని, ఏపీలో మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల ఎంటర్‌ప్రైజెస్ అధినేత యడ్ల పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ అన్ని హద్దులూ దాటుతోంది




**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని హద్దులూ దాటుతోందని వ్యాఖ్యానించింది . సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ఆక్షేపించింది. టాస్మాక్ పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తును వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టాస్మాక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇటీవల సోదాలు జరిపారు. ఆ సంస్థ ప్రధాన కార్యాలయం, టాస్మాక్ అధికారుల ఇళ్లల్లో ఈ ఏడాది మార్చి, మే నెలల్లో తనిఖీలు చేపట్టింది. దీంతో ఈ సోదాలపై తమిళనాడు సర్కార్ హైకోర్టుకు వెళ్లింది. అక్కడ ఈడీ చర్యలను మద్రాస్ హైకోర్టు సమర్థించింది. విచారణ పేరిట టస్మాక్ అధికారులను ఈడీ వేధిస్తోందంటూ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేస్తూ.. ఈడీ దర్యాప్తుకు అనుమతించింది. దీనిపై స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.దీనిపై తాజాగా విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. ఈడీ 'అన్ని హద్దులూ మీరుతోంది' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ధర్మాసనం.. టాస్మాక్ పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తును వెంటనే ఆపేయాలని ఆదేశించింది. సుప్రీం తీర్పును డీఎంకే ప్రభుత్వం స్వాగతించింది.




# నిజాయతీని నిరూపించుకునేందుకు కేటీఆర్ ముందుకు రావాలి

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** నిజాయతీని నిరూపించుకునేందుకు కేటీఆర్ ముందుకు రావాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేసారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఇచ్చినట్లు, తామంతా నీతిమంతులైనట్లు చెప్పేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. కోర్టు ఇచ్చిన తీర్పుపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మహేష్‌కుమార్ గౌడ్ స్పందించారు.నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాగం జనార్ధన్ రెడ్డి ఈ పథకంపై కోర్టులో కేసు వేశారుఆయన పూర్తి ఆధారాలతో ఆ రోజు న్యాయస్థానంలో కేసు వేశారుఆయనను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని ఆ కేసును నీరుగార్చేట్లు, వీగిపోయేట్లు వ్యవహరించారు మీ పార్టీలో ఉన్న నాయకుడు మీ పార్టీ అధినేత కేసీఆర్‌పై ఎలా కొట్లాడతారు దీంతో తామంతా నీతిమంతులమని, చేసిన అవినీతి మాయమైనట్లు కేటీఆర్ మాట్లాడుతున్నారుదీనిపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి.....ఏ విచారణ కావాలో అడగండి ధైర్యం ఉంటే...సీఐడీ విచారణ కావాలా...జుడిషియల్ విచారణ కావాలా అన్నది ప్రభుత్వానికి రాయండి అప్పుడు అవినీతి ఏవిధంగా జరిగిందో బట్టబయలవుతుంది నిజాయతీని నిరూపించుకునేందుకు కేటీఆర్ ముందుకు రావాలి

# ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి మాధవి



**మంథని (ఆకాంక్ష న్యూస్ ) :** ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు తెలంగాణ విద్యాశాఖ నిర్వహించబడుతున్న పాఠశాల వేసవి వృత్యంతర శిక్షణా కార్యక్రమం మూడవరోజు విజయవంతంగా పూర్తయింది. తెలుగు మరియు గణిత విషయాలలో బోధన అభ్యసన ప్రక్రియలు ఎన్ ఎస్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో మెలకువలు తదితర అంశాల గురించి రిసోర్స్ పర్సన్ లు వివరించారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించారు. రిసోర్స్ పర్సన్లు వివరిస్తున్న వివిధ అంశాలను ఉపాధ్యాయులు అవగతం చేసుకున్న విషయాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశానుసారంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలను పూర్తిగా వినియోగించుకొని పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలను పాటించాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయాలను కోరారు. గత విద్యా సంవత్సరంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యాబోధన ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి పాఠశాలలోనూఅమలవుతుందనిఅందుకోసం ఉపాధ్యాయులంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. గురుకుల పాఠశాలలో కేవలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మాత్రమే ఎక్కువ అర్హత సాధిస్తున్నారని, టెక్నాలజీ సహాయంతో మెరుగైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు ఎర్రం రమేష్, ఈర్ల రమేష్, బహుత్ కిషోర్, మద్ది రాము, లోకే రాజ్ పవన్, బొగే చంద్రశేఖర్, కోట లక్ష్మణ్, నారమల్ల లక్ష్మణ్, సి ఆర్ పి లు మల్లన్న, సుప్రజ, రాధిక, స్వప్న లు పాల్గొన్నారు.

# మంథనిలో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మెకు మద్దతు




**మంథని(ఆకాంక్ష న్యూస్) :** ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంథని మీడియా ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు కేతిరి మహేష్ మాట్లాడుతూ, వేతన పెంపు, అర్హత లేని డ్రైవర్ల నియామకం, బస్సు సేవల సమయంలో ప్రయాణికుల భద్రత వంటి అంశాల్లో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. చర్చలు విఫలమవడం వల్ల ఈనెల 19నుంచి సమ్మె ప్రారంభమై నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ స్పందన లేదన్నారు. గౌరవ అధ్యక్షుడు ఆకుల కిరణ్ మాట్లాడుతూ, మంథని ప్రాంతీయ ఓనర్లు సానుకూలంగా ఉన్నా, ఇతర ప్రాంతాల ఓనర్లు సమ్మెకు కారణమవుతున్నారని తెలిపారు. తక్షణమే చర్చలకు రావాలని, డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

# ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్..ఐదుగురు మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్(ఆకాంక్ష న్యూస్) :** ఛత్తీస్‌గఢ్‌అడవుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని పిడియా అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు మరణించారు. ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రతా దళాలు.. గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి.ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మిలిటరీ కమిషన్ సభ్యుడు నంబాల కేశవరావు సహా 27 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కాల్పుల్లో డీఆర్‌జీ జవాన్‌తోపాటు మరో సభ్యుడు మృతిచెందగా.. మరికొందరు జవాన్లు గాయపడ్డారు. గాయపడిన జవాన్ తాజాగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్-దంతేవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో చోటు చేసుకున్నది.


# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# విజయసాయిరెడ్డి చంద్రబాబుకు లొంగిపోయారు

## వైసిపి మాజీ రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డిపై జగన్ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** వైసిపి మాజీ రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డిపై ఆ పార్టీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి చంద్రబాబుకు లొంగిపోయారని దుయ్యబట్టారు. ఈ మేరకు జగన్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమికి మేలు చేయడానికి విజయసాయి రెడ్డి తన రాజ్యసభ సీటు అమ్మేసుకున్నారని జగన్ ఆరోపించారు. అలాగే, కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరింది. యాక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు. రూ.11 వేల కోట్ల స్కాం ఇది. మా హాయంలో మేము సెకితో కుదుర్చుకున్న ఒప్పందం 2.49 రూపాయలు. ఇప్పుడు 2.11 రూపాయల అదనంగా పెట్టి ఒప్పందం చేసుకున్నారు. ఇలా 25 ఏళ్ళలో 11 వేల కోట్లు ప్రజాధనాన్ని ఆ కంపెనీ వాళ్లకు ఇస్తున్నారు. నాలుగు గంటల పీక్ అవర్స్ పేరు చెప్పి 24 గంటలకు అదే రేటుతో కొనుగోలు చేస్తున్నారు. అన్నీ విషయాలు ఆధారాలతోనే చెప్తున్నాం. రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టిన చరిత్ర దేశంలోనే ఎక్కడా ఉండదు. అప్పుల కోసం ప్రైవేట్ వ్యక్తులకు అధికారాన్ని ఇవ్వకూడదు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన. ఏపీఎండీసీని అంధకారం చేస్తున్నారు. శాశ్వతంగా అప్పులు ఊబిలో కూరుకు పోయేలా చేస్తున్నారు. మన మైన్స్ మీద ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెడుతున్నారు" అని జగన్ ఆరోపించారు.

# కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఎస్ఎల్ బిసిలో చిక్కుకున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బయటకు తీసుకురాలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ..కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుందని చెప్పారు. ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే.. ఏదో అయినట్లు చేస్తున్నారని మండిపడ్డారు. కమిషన్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి అపరిచితుడులా ఉన్నారని, అప్పు పుట్టలేదు అని రెమో అంటారని.. లక్షా 60 వేల కోట్లు అప్పు రాము చేశారని అన్నారు. ఉన్న డిక్లరేషన్ కే దిక్కు లేదని.. ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు? అని ప్రశ్నించారు. నెల రోజులుగా సిఎం మదిలో ఉన్నది వరల్డ్ బ్యూటీస్, కెసిఆర్ కు నోటీసులని చెప్పారు. బ్యూటీ కాంటెస్ట్ వల్ల ఏం లాభం? అని.. తాము కట్టిన వాటి ముందు ముద్దుగుమ్మలు ఫోటోలు దిగుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు.

# ఉత్తరప్రదేశ్ లో భారీ వర్షాలు విధ్వంసం: 34 మంది మృతి



**లక్నో(ఆకాంక్ష న్యూస్) :** ఉత్తరప్రదేశ్ లో భారీ వర్షాలు విధ్వంసం సృష్టించాయి. రాష్ట్రంలో నిన్నటి నుంచి కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మెరుపులు, ఉరుములు, బలమైన ఈదురు గాలులతో కూడిన తుఫాను వర్షాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశాయి. బలమైన ఈదురు గాలులకు చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో జనజీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాల కారణంగా గత 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు జిల్లాల్లో భవనాలు, చెట్లు కూలిపోవడం, పిడుగుపాటు కారణంగా ఎక్కువ మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు తెలిపారు.రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని.. వేగంగా సహాయ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత జిల్లాల అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రభావిత ప్రాంతాలను సందర్శించాలని, సర్వేలు నిర్వహించాలని, సహాయక చర్యలను నిశితంగా పర్యవేక్షించాలని సిఎం యోగీ సూచించారు. వర్షాల కారణంగా ప్రాణనష్టం జరిగితే బాధిత కుటుంబాలకు వెంటనే సహాయ నిధుల పంపిణీని నిర్ధారించాలని.. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సిఎం ఆదేశించారు.

# మల్లాపూర్ వద్ద బైక్ ప్రమాదం...




**తిమ్మాపూర్(ఆకాంక్ష న్యూస్) :** తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ సమీపంలో, ముద్దంపూర్‌కు చెందిన నెరెళ్ల రంజిత్ కిరణ్ (32) బైక్‌పై ప్రయాణిస్తుండగా, రోడ్డుపై ఉంచిన వరి మడుగును ఢీకొట్టి ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో రంజిత్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని స్నేహితుడు సదీద్ గాయపడ్డారు.

# 2047 నాటికి సర్క్యులర్ ఎకానమి 2 ట్రిలియన్ల కు చేరుకుంటుంది

## దేశంలోనే సర్క్యులర్ ఎకానమి ని మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలపాలి

- నేడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ మన రాష్ట్ర విధానం
- మరో ఆరు నెలల్లో సర్క్యులర్ ఎకానమి పై రూట్ మ్యాప్ సిద్ధం
- కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఛైర్మన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్.



**విజయవాడ, ఆకాంక్ష :** 2047 నాటికి సర్క్యులర్ ఎకానమి 2 ట్రిలియన్ లకు చేరుకోవడం ఖాయమని 2030 నాటికే రూ. 4వేల కోట్లకు పైగా ఆదాయం పొందేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఆచరణలో పెట్టామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఏకానమి థీమ్ తో విజయవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హొటల్ లో రెండు రోజుల వర్క్ షాప్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ దేశంలోనే సర్క్యులర్ ఎకానమిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపటానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ స్థానంలో నేడు మన రాష్ట్రం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానం లో దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా సర్క్యులర్ ఎకానమి పై ఒక విధానం రూపొందించిన మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శాంగా నిలిచిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో రోడ్ మ్యాప్ సిద్ధం చేసి సర్క్యులర్ ఎకానమి ని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి జీరో వేస్ట్ పై దృష్టి సారించి అద్భుత ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. ఎన్విరాన్ మెంట్, పారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. అనంత రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ తో అభివృద్ధి సాధిస్తాం అని విజన్ తో గుర్తించి ఉమ్మడి ఏపీలో బీజం నాటిన విధంగానే జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఎకానమి పై ముందుగానే విజన్ తో అడుగులు వేశారని, అది ఇప్పుడు మొక్కై ఎదుగుతుందని, త్వరలోనే ఫలితాలు అందుకుంటామన్నారు. మన ప్రకృతి మనకు అందించిన ఖనిజ సంపద మనం తవ్వి వాడే కొద్దీ ఒక దశ దాటిన తరువాత తరిగిపోతుందని, కాని ఆ ఖనిజ వేస్ట్ ను రీసైక్లింగ్ చేసే ఆలోచనే సర్క్యులర్ ఎకానమి అని వివరించారు. రీసైక్లింగ్ కు సంబంధించిన నిబంధనలు గతంలోనే ఉన్నాయని, వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించామని, నేడు వాటి అమలుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిబంధనలు అభివృద్ధి సాధించడానికే కాని ఇబ్బందులు పెట్టడానికి కాదన్నారు. రీసైక్లింగ్ ను సక్రమంగా వినియోగిస్తే వ్యర్థాల నుండి సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఏపీపీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వ్యర్థాలను పునర్ వినియోగం లోనికి తీసుకవచ్చి ఆర్థికరంగాన్ని పరిపుష్టం చేసేందుకు , పర్యావరణ పరిరక్షణకు , ఉపాధి కల్పనకు రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించి అందరి సూచనలు, సలహాలను, కార్యాచరణ రూపొందించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. సర్క్యులర్ ఎకనమీ ద్వారా కొత్త పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు ఈ జాతీయ స్థాయి వర్క్ షాప్ దోహదపడుతుందన్నరు. వర్క్ షాపుకు దేశంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తలు, బ్యాంకర్లు హాజరవడం హర్షనీయ న్నారు. పరిశ్రమలలో వ్యర్థాలు రాకుండా చేయడం ఒక ఎత్తు అయితే ఆ వ్యర్థాలను పునర్ వినియోగం చేయడం మరొక ఎత్తు అని అన్నారు. సర్క్యులర్ ఎకానమి పై ఏపీ ప్రభుత్వం ఒక పాలసీ తీసుకరానుందన్నారు. ఎలక్ట్రానిక్, బ్యాటరీలు, పాత వాహనాలను రీ సైక్లింగ్ చేసే సమగ్ర ప్రణాళిక ప్రస్తుతం మన రాష్ట్రం లో అందుబాటులో లేదని, అలాగే వ్యర్థాలు ఎంత ఉత్పత్తి అవుతున్నాయి అన్న అంచనా కూడా లేదన్నారు. మన రాష్ట్రంలో వ్యవసాయ వ్యర్థాలతో కంప్రెసర్ బయోగ్యాస్ తయారు చేందుకు రూ. 500 కోట్ల రూపాయలతో రిలయన్స్ కంపెనీ ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శరవణన్, గౌతమ్ మెహ్రా, బీఎస్ఎస్ ప్రసాద్, ఏపీఈఎంసీ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వరలక్ష్మీ, సంజయ్ మెహతా, మెటిరీయల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, స్టాక్ హెూల్డర్స్, పరిశోధన సంస్థల ప్రతినిధులు, వేస్ట్ రీసైక్లర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయ అధికారులు , జోనల్ మరియు రీజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రుణాలతో పోలిస్తే బాగా తగ్గుముఖం పట్టిన డిపాజిట్లు




**న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) :,** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండుసార్లు వడ్డీ రేట్లను 0.50 శాతం తగ్గించింది. ఆ తర్వాత నుంచి బ్యాంకులు డిపాజిట్ రంగంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. 2024-25 బ్యాంకుల ఆర్థిక ఫలితాల ప్రకారం.. రుణాలతో పోలిస్తే డిపాజిట్లు బాగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్యాంకుల వద్ద పుష్కలంగా నగదు ఉన్నది. కాబట్టి ఈ కొరతతో ఎలాంటి సమస్య లేదు. కానీ, భవిష్యత్తులో బ్యాంకులు నగదు కొరతను ఎదుర్కొనే అవకాశం ఉన్నది.డిపాజిట్లు, రుణాల మధ్య అంతరం చాలా కాలంగా రూ.45-50 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉందని ఆర్‌బీఐ డేటా పేర్కొంటున్నది. ఏప్రిల్ 18తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు మొత్తం డిపాజిట్లు రూ.228.60 లక్షల కోట్లు కాగా.. రుణాలు రూ.181.86 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ 4న ఇది వరుసగా డిపాజిట్లు రూ.231.14 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.184 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్చి 21తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు రూ.225.74 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.182.43 లక్షల కోట్లుగా ఉన్నాయి.జనవరి 24తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 221.28 లక్షల కోట్లు కాగా.. రుణాలు 178.74 లక్షల కోట్లుగా ఉన్నాయి. జనవరి 10 నాటికి డిపాజిట్లు 221.50 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు 178 లక్షల కోట్లుగా ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 27తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 220.63 లక్షల కోట్లు కాగా.. రుణాలు 177.42 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక డిసెంబర్ నుంచి ఆర్‌బీఐ బ్యాంకుల్లో 8.57 లక్షల కోట్లు అందుబాటులో ఉంచింది.ఇక బ్యాంకుల వారీగా రుణాల పెరుగుదల, డిపాజిట్లను పరిశీలిస్తే.. ఎస్‌బీఐలో డిపాజిట్లు 9.47శాతం.. రుణాలు 12.03శాతం పెరిగాయి. కెనరా బ్యాంకులో డిపాజిట్లు 11శాతం.. రుణాలు 11.74శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలో డిపాజిట్లు 10.30శాతం, రుణాలు 12.80శాతం.. యూకో బ్యాంక్‌లో రుణాలు 11.56శాతం, రుణాలు 17.72శాతం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో డిపాజిట్లు 9.11శాతం, రుణాలు 14.15శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో రుణాలు 13.44శాతం, రుణాలు 17.76శాతం, ఇండియన్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7శాతం, రుణాలు 10శాతం, సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7.19శాతం, రుణాలు 15.24శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 10.56శాతం, రుణాలు 13.74శాతంగా ఉన్నాయి.

# పహల్గామ్ ఉగ్రదాడి కశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బతీసే 'అనాగరిక' చర్య

**న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ తాజాగా స్పందించారు. ఈ దాడి కశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బతీసే, మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే లక్ష్యంతో జరిగిన 'అనాగరిక' చర్యగా అభివర్ణించారు. డెన్మా?ర్క్, నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి.. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పాకిస్థాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ పై సంచలన ఆరోపణలు చేశారు. మునీర్ తీవ్రమైన మతపరమైన దృక్పథంతో నడిచే వ్యక్తి అని విమర్శించారు.'పహల్గాంలో జరిగిన దాడిలో లష్కరే ఉగ్రవాదులు మతం నిర్ధరించుకున్న తర్వాత కుటుంబ సభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా



ముందుకుతెచ్చారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన పర్యాటక రంగాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే ఈ దాడి జరిగింది' అని అన్నారు.

### పాక్ ఆర్మీ చీఫ్‌కి ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి

మరోవైపు పాక్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిమ్ మునీర్‌కి ఫీల్డ్ మార్షల్‌గా పాక్ ప్రభుత్వం పదోన్నతి కల్పించిన విషయం తెలిసిందే. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తో పోరులో పాక్ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆయన ప్రమోషన్ ఇచ్చినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి.ఫీల్డ్ మార్షల్ అన్నది పాక్‌లో అత్యున్నత మిలిటరీ ర్యాంకు. పాక్‌లో ఈ హెూదా పొందిన రెండో వ్యక్తి మునీరే కావడం విశేషం. ఇంతకుముందు 1959లో జనరల్ ఆయుబ్ ఖాన్‌కు ఫీల్డ్ మార్షల్ హెూదా కట్టబెట్టారు. 2022 నవంబర్‌లో ఆర్మీ చీఫ్‌గా మునీర్ బాధ్యతలు చేపట్టారు. మునీర్‌కు ఆ దేశ సుప్రీంకోర్టు ఇటీవలే మరిన్ని అధికారాలు కల్పించింది. మిలిటరీ కోర్టుల్లో పౌరులను విచారించేందుకు అనుమతించింది. తాజాగా ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి లభించడంతో మునీర్ ప్రాబల్యం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

# సంపద సృష్టిస్తానని చెప్పారని, ఎక్కడ సృష్టించారు

## చంద్ర బాబు పై నిప్పులు చెరిగిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** ఎపిలో జరుగుతున్న పరిణామాలపై నాణేనికి రెండవ వైపున చూపించే ప్రయత్నం చేస్తున్నామని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం జగన్ మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మరో చెడిపోయిన వ్యవస్థతో యుద్ధం చేస్తున్నామని, ఎన్నికలకు ముందు చంద్రబాబు డైలాగ్ లు విన్నప్పుడు, చూసినప్పుడు తన చేతిలో అభివృద్ధి మంత్రం ఉంది అన్నారని, సంపద సృష్టిస్తానని చెప్పారని, ఎక్కడ సృష్టించారని ప్రశ్నించారు. జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని, కానీ ఎక్కడైనా అమలు చేస్తున్నారా? అని అడిగారు. జగన్ హాయంలో రాష్ట్రం శ్రీలంక అయ్యిందన్న తప్పుడు మాటలు కూడా విన్నామని, చంద్రబాబు పన్నెండు నెలల కాలంలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని జగన్ చురకలంటించారు. వైసిపి హయంలో కోవిడ్ లాంటి పరిస్థితుల్లో కూడా రాష్ట్రాన్ని గొప్పగా నడిపించామని, ఓ సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా చేసి చూపించామన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచామని, కొనుగోలు శక్తి పెరిగిందని, ఈ ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగురగొట్టి మోసం చేశారని జగన్ విమర్శలు గుప్పించారు. ఏ స్కామ్ లేకున్నా, ఏదో స్కామ్ ఉన్నట్టు చూపారని ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇస్తామని జగన్ అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీలపై నిరసన కార్యక్రమం చేపడతామని పిలుపునిచ్చారు. వచ్చే నెల 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని జగన్ కోరారు. కూటమి ప్రభుత్వం 2015- 19 మధ్య 5 కంపెనీలకు 69 శాతం ఆర్డర్లు ఇచ్చారని చెప్పారు. కొన్ని బ్రాండ్ లకు మాత్రమే డిమాండ్ సృష్టించారని, లాటరీ పేరుతో రిగ్గింగ్ చేసి మద్యం షాపులు దోచుకున్నారని మండిపడ్డారు. 11 మంది జర్నలిస్టులపై దాడులు చేసారని, 8 మందిని జైలుకు పంపారని విమర్శించారు. 2,466 మంది వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని, 766 మంది కార్యకర్తలపై దాడులు జరిగాయని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో 390 మంది హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నంబాల కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్...

## సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరపాలి ■ ఆదివాసీ హక్కుల సంఘీభావ వేదిక డిమాండ్...

**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) ::** మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరిపించాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్ చేసింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ, "రాజ్యాంగం అందించిన జీవించే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోంది. దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర పరామిలిటరీ, %ణ=+% బలగాలు శోధన పేరిట కగార్ ఆపరేషన్ పేరుతో ఎన్‌కౌంటర్లు నిర్వహిస్తూ ఆదివాసీలపై అక్రమ హత్యలు జరుగుతున్నాయి" అని విమర్శించారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటి వరకూ 525 మంది మావోయిస్టుల పేరిట హతమయ్యారని, ఇందులో అనేక అనుమానాస్పద ఘటనలున్నాయని తెలిపారు. ఈ ఘటనలపై సుప్రీంకోర్టు జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరగాలని, మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర కో కన్వీనర్ మార్వాడీ సుదర్శన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న, బొంకూరి లక్ష్మణ్ తదితరులు కూడా కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.




ఆదివాసీ ప్రాంతాల్లో సైనిక క్యాంపులను వెంటనే ఎత్తివేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విరసం నేత బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నేతలు బొడ్డుపల్లి రవి, రెడ్డిరాజుల సంపత్, %జూజ% నాయకులు నారా వినోద్, పుల్ల సుచరిత, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎరుకల రాజన్న, ప్రజా ఫ్రంట్ నాయకులు గుమ్మడి కొమురయ్య, పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆయన చూపు సజీవం..!




- అనారోగ్యంతో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మృతి
- విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, బిడ్డలు
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ
- కుటుంబాన్ని అభినందించిన ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** తండ్రి మరణించిన దుఃఖంలో కూడా... ఇద్దరు అందులకు చూపును ప్రసాదించాలనే సామాజిక దృక్పథంతో.. తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, కూతుర్లు పెద్దపల్లి జిల్లాలో పలువురికి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని ఫైవిఇంక్లైన్ ఏరియాలో నివాసం ఉంటున్న ముత్యాల కనకయ్య అలియాస్ మొండయ్య (82) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. కనకయ్యకు భార్య లక్ష్మీ, కొడుకులు చంద్రమౌళి, సంపత్, రాజన్న తోపాటు కూతుళ్లు సమ్మక్క, అనసూయ ఉన్నారు. తండ్రి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చని ఓదెలలో ఫిట్టర్ గా పని చేస్తున్న మృతుని కుమారుడు చంద్రమౌళికి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి అవగాహన కల్పించారు. స్పందించిన చంద్రమౌళి కుటుంబ సభ్యులతో మాట్లాడి తండ్రి కళ్లను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. గురువారం సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ... కనకయ్య మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా మరో ఇద్దరి దేహంలో ఈ లోకాన్ని చూస్తాయన్నారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ అభినందన పత్రాన్ని మాజీ సర్పంచ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.






# నిరుపేద యువతి వివాహానికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ చేయూత



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నేనున్నానని నిలుస్తున్నారు. ఈ మేరకు గురువారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో తల్లితండ్రులు లేని నిరుపేద యువతి తహేరా వివాహాన్ని నానామ్మ తాతలు నిర్వహిస్తున్నారని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా యువతి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ.. వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నిబరేలివి ఆర్గనైజేషన్ అధ్యక్షులు అఫ్జల్ రజ్వి అడ్వకేట్, షానవాజ్ రాజా, వంశీకృష్ణ, రోడ్డ సంపత్, గుండవేని సంతోష్ యాదవ్, సువర్ణ నాగేశ్వరరావు రాణి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని ఉన్నతాధికారులను సిఎస్ ఆదేశించారు. ఈ వేడుకలకు కావలసిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణా రావు గురువారం ఉన్నతాధికారులతో డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశమై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళు లర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ మరియు సైనేజెస్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని దీంతో పాటు జనరేటర్ బ్యాకప్ కూడా ఏర్పాటు చేయాలని విధ్యుత్ శాఖకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. డిజిపి జితేందర్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, సమాచార పౌర సంబంధాల కమిషనర్ హరీష్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుంది



**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** మోడీ నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ 106 అమృత్ స్టేషన్స్ ప్రారంభోత్సవం సందర్భంగా.. వరంగల్ రైల్వే స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. మోడీ గారి నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దానికి సజీవ సాక్ష్యం ఈరోజు పునఃప్రారంభమైన రైల్వే స్టేషన్లు. ఎయిర్పోర్టులను తలపించే పద్ధతిలో రైల్వే స్టేశన్లు అభివృద్ధి చెందుతున్నాయి. స్వతంత్రం వచ్చినప్పుడు నుండి 2014 వరకు ఎంత అభివృద్ధి జరిగిందో ఈ పది సంవత్సరాల కాలంలో అంతకంటే వేగంగా అభివృద్ధి చెందుతుంది అని చెప్పడానికి సజీవ సాక్ష్యం చర్లపల్లి రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ, నాంపల్లి ఇలా 106 రైల్వే స్టేషన్లు. రాష్ట్రాలు అభివృద్ధి చెందందే దేశం అభివృద్ధి చెందదు. రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏవైనా ఉండొచ్చు కానీ అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందని చెప్పి మోడీ గారు భావిస్తున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రజలకు అంకితం చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# ఏప్రిల్ 22 ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం.. పాక్‌ను మోకరిల్లేలా చేశాం

**బికనీర్(ఆకాంక్ష న్యూస్) :** 'నా నరాల్లో రక్తం కాదు సిందూరం మరుగుతోంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి ఆపరేషన్ సిందూర్ పై ప్రధాని తాజాగా స్పందించారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి మన బలగాలు 22 నిమిషాల్లోనే బదులిచ్చాయని తెలిపారు. పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని వ్యాఖ్యానించారు. గుజరాత్ బికనీర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్వపడుతున్నారని చెప్పారు. చక్రవ్యూహాలతో త్రివిధ దళాలు ప్రత్యర్థి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేశాయన్నారు. మన మహిళల సిందూరం చెరిపిన వారిని మట్టిలో కలిపేసినట్లు చెప్పారు. 'ఏప్రిల్ 22న జరిగిన దాడికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా చేపట్టాం. సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల తొమ్మిది అతిపెద్ద రహస్య స్థావరాలను 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశాం. చక్రవ్యూహాలతో త్రివిధ దళాలు ప్రత్యర్థి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపిన వారిని మట్టిలో కలిపేశాయి. మన సాయుధ దళాలు పాక్‌ను మోకరిల్లేలా చేశాయి' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా పాక్, ఉగ్రవాదులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. పాక్ అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదని అన్నారు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవని స్పష్టం చేశారు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే అని తేల్చి చెప్పారు. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి సమాధానమే ఉంటుందని హెచ్చరించారు. భారత ప్రజల జోలికొస్తే.. గట్టి గుణపాఠం తప్పదని వార్నింగ్ ఇచ్చారు.

